క్లుప్తంగా

శివలింగం బహూకరణ

నవీపేట: అల్జాపూర్‌లో నూతనంగా నిర్మించిన ఆలయంలో ఏర్పాటు చేయనున్న ఏకశిల శివ లింగం, నంది విగ్రహాలను తేజస్ డిఫెన్స్ అకాడమీ(కరీంగనర్) డైరెక్టర్ సతీష్‌రావ్ శుక్ర వారం అందజేశారు. గ్రామానికి చెందిన వీరశై వలింగాయత్ సమాజ్ ప్రతినిధులకు రూ.30 వేల విలువైన ఈ విగ్రహాలను అందజేయగా ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు.

చెక్కుల పంపిణీ



బోధన్‌రూరల్(బోధన్): సాలూర మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు శుక్రవారం తహసీల్ కార్యాలయంలో ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమా షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్ర మంలో ఎంపీపీ బుద్దె సావిత్రి, ఎన్‌డీసీసీబీ డైరె క్టర్‌లు శరత్, గంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ వీఆర్ దేశాయి, వైస్ చైర్మన్ ఎండీ షకీల్, తహసీల్దార్ మమత, అధికారులు, నాయకులున్నారు.

సాటాపూర్‌లో..

రెంజల్(బోధన్): సాటాపూర్‌లో మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శుక్రవారం స్థానిక సర్పంచ్ పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమా వేశం ఏర్పాటు చేసి లబ్ధిదారులకు అందిం చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ హైమద్‌తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



బోధన్: పట్టణ కేంద్రానికి చెందిన జీడబ్ల్యూ ఏసీ(గల్ఫ్ వర్కర్స్ అవేర్‌నెస్ సెంటర్) సోషల్ మీడియా ఇన్‌చార్జి ధ్యాకం సురేష్ ఈ నెల 4న మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమార్తెలు న్నారు. ఆ సంస్థ ప్రతినిధులు సురేష్ కుటుం బానికి ఆర్థిక చేయూతనందించారు. శుక్ర వారం పట్టణ కేంద్రంలోని సురేష్ కుటుంబీకు లను పరామర్శించి, మృతుడి కుమార్తె పేరిట రూ.80 వేలు బ్యాంక్ డిపాజిట్ చేసిన డాక్యు మెంట్‌ను, రూ. 20 వేల నగదును అందిం చారు. సంస్థ అధ్యక్షుడు కృష్ణతో పాటు ప్రతి నిధులు బిజిలి దేవన్న, చిన్నయ్య , గాండ్ల గం గారెడ్డి, వసంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉషోదయలో వర్చువల్ వర్క్‌షాప్

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని ఉషోదయ మహిళా డిగ్రీ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మెంటర్ టుగో మెంటరింగ్ వర్చువల్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా బీఎస్సీ, బీకాం కంప్యూటర్స్ విద్యార్థు లకు శిక్షణ ఇచ్చారు. విద్యాసంస్థల చైర్మన్ సూర్యప్రకాష్ మాట్లాడారు. గ్రామీణ ప్రాం తాలకు చెందిన విద్యార్థినులకు సాఫ్ట్‌వేర్ రం గంలో ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ వర్క్‌షాప్ ముఖ్య ఉద్దేశమని చెప్పారు.

జానకంపేటలో పన్నుల వసూళ్లు

ఎడపల్లి(బోధన్): జానకంపేట్‌లో ప్రత్యేక పన్నుల వసూలు చేపట్టారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులందరూ ఇంటింటికీ తిరిగి పన్నులను వసూలు చేశారు. పం చాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ.. కలెక్టర్, జిల్లా పం చాయతీ అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక పన్నుల వసూలు కార్యక్రమం నిర్వహించి 60 శాతం పన్నులు వసూలు చేశామని తెలిపారు.

విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన

ఆర్మూర్: చేపూర్‌లోని క్షత్రీయ పాఠశాల విద్యా ర్థులు ఆర్మూర్‌లో విజ్ఞాన విహారయాత్రలో భాగంగా ప్రభుత్వం కార్యాలయాన్ని సందర్శిం చారు. పట్టణంలోని పోస్టాఫీసు, పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి వాటి పనివిధా నాన్ని తెలుసుకున్నారు. అలాగే కూరగాయల మార్కెట్‌కు వెళ్లి ఆకు కూరల విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సి పాల్ సుజాత మాట్లాడుతూ.. విద్యార్థులు క్షేత్ర స్థాయిలో పర్యటించడం వల్ల కొత్త విషయా లను తెలుసుకుంటారని పేర్కొన్నారు.

వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో జగిత్యాల్ జిల్లా వర్షకొం డలో ఈ నెల 19న నిర్వహించే సాహూ మహా రాజ్ విగ్రహావిష్కరణకు సంబంధించిన వాల్ పోస్టర్లను శుక్రవారం బీఎస్పీ నాయకులు ఆవి ష్కరించారు. బీఎస్పీ నాయకులు అధిక సం ఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బెనర్జీ, శేఖర్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

సంయమనం పాటించాలి

రెంజల్(బోధన్): ఇరువర్గాలు సంయమనం పాటించాలని తహసీల్దార్ రాంచందర్, బోధన్ రూరల్ సీఐ శ్రీనివాస్‌రాజ్‌లు సూచించారు. నీలాలో ఏర్పడిన ఇరువర్గాల సమస్యను శుక్ర వారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి చర్చించారు. గ్రామం లో హిందూవాహిని ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద దిమ్మె నిర్మాణం చేపడుతుండగా ఓ వర్గం వ్యక్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో వివాదం మొదలైంది. తహసీల్దార్ సమక్షంలో ఇరువర్గాలను ఒప్పించి రాజీ కుదిర్చారు.

స్పీడ్ బ్రేకర్లుగా పశువులు

- భీమ్‌గల్ పట్టణంలో విచ్చలవిడిగా తిరుగుతున్న వైనం
- పట్టించుకోని పశువుల యజమానులు, మున్సిపల్ సిబ్బంది



రోడ్డుపైనే పడుకున్న ఆవులు



భీమ్‌గల్ మున్సిపల్ కార్యాలయం వద్ద రోడ్డుపై తిరుగుతున్న ఆవులు

భీమ్‌గల్: వాహనదారులు స్పీడ్‌గా వెళ్తున్నారు. వారి స్పీడ్ కంట్రోల్ కోసం వాకింగ్ స్పీడ్ బ్రేకర్లుగా పశు వులు పనికొస్తాయని అధికారులు, ప్రజాప్రతిని ధులు అనుకుంటున్నారేమో.. పట్టణంలోని ప్రధాన రోడ్లలో నిత్యం రాత్రి, పగలు అనే తేడా లేకుండా పశువులు తిరుగుతున్నా ఆఫీసర్లు, ప్రజాప్రతిని ధులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. పట్టణ కేం ద్రంలోని ప్రధాన రోడ్లు పశువుల అంగడిలా మారాయి. పట్టణంలోని ఏ రోడ్డు పైకి వచ్చినా పశు వుల సంతకు వచ్చామ అన్న అనుమానం ప్రజలకు కలుగుతోంది. ఇటు బడా భీమ్‌గల్ చౌరస్తా నుంచి మచ్కూర్ రోడ్డు వరకు, అటు అంగడి బజారు వరకు నిత్యం రోడ్లు పశువుల మందను తలపి స్తాయి. రోడ్లపై ఆవులు, ఎద్దులు, గేదెలు ఇలా ఇష్టా రీతిన సంచరిస్తున్నా అధికారులకు ఏమాత్రం పట్టింపు లేకుండా పోయిందనే విమర్శలు వినిపిస్తు న్నాయి. వేల్పూర్ రోడ్డు, బడా భీమ్‌గల్ రోడ్డు, బస్టాండ్ ఆవరణ వంటి ప్రదేశాలలో పశువులు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి.

యజమానుల నిర్లక్ష్యం

ఈ ఆవులు ఎవరివో, ఎందుకు రోడ్లపై ఉంటాయో ఎవరికి అర్థం కాని పరిస్థితి ఉంది. ఆవులు, ఎద్దు లను వాటి యజమానులు ఇలా రోడ్లపై నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ తరుణంలో రోడ్లపై పశువులు పడుకోవడంతో ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగి రద్దీగా మారుతున్నాయి. అలాగే ఈ పశువులకు పట్టణంలో తినే గడ్డి దొరక్కపోవడంతో ప్లాస్టిక్‌ను కూడా తింటున్నాయి. సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పశువులు రోడ్లపైకి రాకుం డా యజమానులను హెచ్చరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

“ పాకలు ఏర్పాటు చేసుకోవాలి



పశువుల యజమానులు షెడ్‌లు వేసి వాటికి రక్షణ కల్పించి రోడ్లపైకి రాకుం డా జాగ్రత్తలు తీసుకోవా లి. లేకుంటే అధికారులు వాటిని పశువుల సం రక్షణ కేంద్రాలకు తరలిం చాలి.

– ఇదాప్ ప్రమోద్, యువకుడు

నిధులు, నియామకాలు కేసీఆర్ కుటుంబానికే..



మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

రెంజల్(బోధన్) : అమరుల త్యాగాలతో సాధిం చుకున్న బంగారు తెలంగాణలో నిధులు, నియామ కాలు సీఎం కేసీఆర్ కుటుంబానికే పరిమితమ య్యాయని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోత న్కర్ లక్ష్మీనారాయణ ఆరోపించారు. రెంజల్‌లో శుక్రవారం కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమీషన్‌ల కోసం నిర్మించిన కాళేశ్వరంతో రైతులకు ఒరిగింది శూన్య మన్నారు. మిషన్ భగీరథ, కాకతీయల వల్ల లాభప డింది కాంట్రాక్టర్లేనని విమర్శించారు. కేంద్రం అం దిస్తున్న నిధులను దారి మళ్లించి ప్రభుత్వ పథకా లుగా మార్చుకుంటున్నారని పేర్కొన్నారు. దళిత బంధు పథకం బీఆర్‌ఎస్ కార్యకర్తలకే ఇస్తున్నార న్నారు. రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనన్నారు. బోధన్ నియోజకవర్గ నాయకులు వడ్డీ మోహన్‌రెడ్డి, ఎంపీపీ లోలపు రజని, నాయకులు సంతోష్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదు



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

పెర్కిట్(ఆర్మూర్): బీఆర్‌ఎస్ నాయకులు అభివృద్ధి లో పోటీ పడాలే కాని వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదని బీజేవైఎం ఆర్మూర్ పట్టణ శాఖ అధ్యక్షు డు కలిగోట ప్రశాంత్, దళిత మోర్చ పట్టణ అధ్యక్షు డు పులి యుగంధర్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షు డు బాశెట్టి రాజ్‌కుమార్, గిరిజన మోర్చా పట్టణ శా ఖ ఉపాధ్యక్షుడు గుగులోత్ తిరుపతి నాయక్ హిత వు పలికారు. పెర్కిట్‌లో శుక్రవారం నాయకులు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ బడా నాయకుల మెప్పు పొందడానికి ఎంపీ అర్వింద్‌పై ఇష్టానుసారంగా మాట్లాడడం తగదన్నారు. రాబోయే ఎన్నికల్లో తగి న గుణపాఠం చెబుతారన్నారు. నాయకులు ఉద య్‌గౌడ్, సాయినాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న హాత్‌సే హాత్ జోడో



మాట్లాడుతున్న పీసీసీ సభ్యుడు బాల్‌రాజ్

రుద్రూర్: కోటగిరి మండలం గన్నారం, లిం గాపూర్, కొత్తపల్లి, బస్వాపూర్ గ్రామాల్లో శుక్ర వారం టీపీసీసీ సభ్యుడు కాసుల బాల్‌రాజ్ ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ నాయకులు హాత్‌సే హాత్ జోడో కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించారు. కాం గ్రెస్ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తుందని, ఒకేసారి రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందని హామీ ఇచ్చారు. డీసీసీ ఉపాధ్యక్షుడు గంగాధర్ దేశాయ్, డీసీసీ కార్యద ర్శులు కొట్టం మనోహర్, తదితరులున్నారు.

భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలి



ప్రజ్ఞశ్రీ హైస్కూల్‌లో సైన్స్ ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎంఈవో నాగ్‌నాథ్, ఉపాధ్యాయులు

బోధన్: విద్యార్థుల ప్రతిభకు పదును పెట్టి భావి శా స్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక దృష్టి సారించా లని బోధన్ మండల విద్యాధికారి నాగ్‌నాథ్ ఉపా ధ్యాయులకు సూచించారు. ప్రయోగాత్మ పాఠ్యాం శాల బోధన వల్ల క్లిష్టమైన సైన్స్ అంశాలను విద్యా ర్థులు సులభంగా అర్థం చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. శుక్రవారం సాలూరలోని ప్రజ్ఞశ్రీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్‌ఫెయిర్‌ను ఎం ఈవో ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసి న సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శనను పరిశీలించి అభినం దించారు. పాఠశాల కరస్పాండెంట్ లతా రాజు, ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని బద్నాం చేయకండి

- అధికారులపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం
- రెంజల్ మండల సభలో కేంద్ర, రాష్ట్ర పథకాలపై సభ్యుల వాగ్వాదం



వాదులాడుకుంటున్న బీఆర్‌ఎస్, బీజేపీ ప్రతినిధులు

రెంజల్(బోధన్): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అం దించాల్సిన బాధ్యత అధికారులదేనని బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. పలు శాఖల అధి కారులపై మండిపడ్డారు. ప్రజల్లో వ్యతిరేకత వచ్చే విధంగా వ్యవహరిస్తూ ప్రభుత్వాన్ని బద్నాం చేయ వద్దని అధికారులకు సూచించారు. పని చేతకా కపోతే తప్పుకోవాలని అన్నారు. ఎంపీపీ లోలపు రజని అధ్యక్షతన శుక్రవారం మండల సమావేశం నిర్వహించారు. పలు శాఖల అధికారులపై సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవో శంకర్ జోక్యం చేసుకుని సర్దిచెప్పారు. పొరపాట్లు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారు లకు వివరించారు. కేంద్ర, రాష్ట్ర పథకాలపై బీజేపీ, బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు తీవ్రంగా వాదు లాడుకున్నారు. రెవెన్యూ అంశం చర్చకు వచ్చిన ప్పుడు తహసీల్దార్ నెలకు 5 కిలోల బియ్యం అంది స్తున్నట్లు వివరించగా అవి ఏ ప్రభుత్వం సరాఫరా చేస్తుందో చెప్పాలని వైస్ ఎంపీపీ యోగేశ్ అడి గారు. దీంతో బీఆర్‌ఎస్ సభ్యులు మూకుమ్మడిగా లేచి వాదులాడుకున్నారు. దీంతో సమావేశం పక్కదారి పట్టడంతో ఎంపీడీవో కల్పించుకుని ఇరు వురికి సర్దిచెప్పారు. అలాగే పలు సమస్యలు సభ దృష్టికి వచ్చాయి. సమావేశంలో ఎంపీటీసీలు గంగ లత, రుక్మిణీ, లక్ష్మీ, స్వప్న, అసద్, హైమద్, మొగు లబాయి, అంతయ్య, సర్పంచ్‌లు మర్ల రమేశ్ కుమార్, ఎఖార్‌పాష, ఖలీంబేగ్, శ్రీదేవి, జమున, జాదవ్ గణేశ్, సాయరెడ్డి, వాణీ, సునీత, జెడ్పీటీసీ విజయ, అధికారుల పాల్గొన్నారు.

ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి



ఆర్మూర్‌టౌన్: ఈ నెల 22న జరగబోయే సీపీఐఎం ఎల్ ప్రజాపంథా ఆవిర్భావ దినోత్సవాన్ని జయ ప్రదం చేయాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు దేవారం అన్నారు. ఆర్మూర్ పట్టణం లోని సీపీఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీలు కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయన్నారు. సీపీఐఎంఎల్ ప్రజల పక్షాన ఎప్పుడూ పోరాటం చేస్తుందన్నారు. ఈ మొదటి ఆవిర్భావ వేడుకలను ప్రతిగ్రామంలో జెం డా ఎగురవేసి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. నాయకులు ముత్తెన్న, గంగారం, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం



కమ్మర్‌పల్లి: కోనసముందర్‌లో గమ్మత్తు రత్నాకర్ కుటుంబ సభ్యులకు ఆరెంజ్ ట్రావెల్స్ యజమాని ముత్యాల సునీల్‌రెడ్డి ఆర్థిక సహాయం అందజేశా రు. రత్నాకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణిం చాడు. దీంతో ఆయన పిల్లల చదువుల నిమిత్తం సు నీల్‌రెడ్డి రూ.25 వేలు బ్యాంక్‌లో డిపాజిట్ చేశారు. ఈ డిపాజిట్ పత్రాన్ని సునీల్ యువసేన నాయకు లు బాధిత కుటుంబానికి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో పాలెపు నర్సయ్య పాల్గొన్నారు.

ప్రత్యేక జిల్లా సాధించే వరకు పోరాడుతాం



బోధన్: బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లా ప్రకటించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని బార్ అసోసియేషన్ ప్రతినిధులు అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల ఆకాంక్షను గుర్తించి ప్రభుత్వం స్పందించాల్సిన బాధ్యత ఉంటుందని పేర్కొ న్నారు. ప్రత్యేక జిల్లా కోసం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఎదుట న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 61వ రోజుకు చేరాయి. అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగారెడ్డి దీక్షలను ప్రారంభించారు.

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



ఎడపల్లి(బోధన్): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వర్ధ్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాలల హక్కుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ వినోద మాట్లాడుతూ.. ఆడపిల్లలకు 18 ఏళ్ల లోపు, మగపిల్లలకు 21 ఏళ్ల లోపు పెళ్లి చేస్తే వారికి ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. శిశు మరణాలు, మాతృత్వ సమస్యలు వస్తాయని తెలిపారు. ప్రభుత్వం నిషేధించిందని, ఎవ రైనా బలవంతంగా బాల్య వివాహాలు చేస్తే ఫిర్యాదు చేయాలన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు బాపురావు రాజేశ్వర్, ప్రధానోపాధ్యా యులు సాయిలు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



దీకంపల్లిలో శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

బాల్కొండ: కంటి వెలుగు శిబిరాలను ప్రజలు స ద్వినియోగం చేసుకోవాలని ముప్కాల్ జెడ్పీటీసీ సభ్యురాలు బద్దం నర్సవ్వ అన్నారు. శుక్రవారం వెంచిర్యాల్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆకు ల చిన్నరాజన్న, సర్పంచ్ సందీప్, వైద్యాధికారిణి ప్రణవ, తదితరులు పాల్గొన్నారు.

బోర్గాంలో..

రెంజల్(బోధన్) : బోర్గాంలో కంటి వెలుగు కార్యక్ర మాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎంపీపీ లోలపు రజని, జెడ్పీటీసీ మేక విజయ, ఎంపీడీవో శంకర్‌లు మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్ర జల వద్దకు వచ్చి కంటి సమస్యలను గుర్తించి అవస రమైన వారికి అద్దాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కంటి జబ్బులు ఉన్న వారు పరీక్షలు చేయించుకో వాలని వివరించారు. సర్పంచ్ వాణి, డాక్టర్ నవ్య, ఎంపీటీసీ రుక్మిణీ, తదితరులు పాల్గొన్నారు.

దీకంపల్లిలో..

మాక్లూర్: దీకంపల్లిలో కంటి వైద్య శిబిరాన్ని సర్పం చ్ సాధుల్ సవిత భోజన్న ప్రారంభించారు. మండ ల మెడికల్ అధికారి సరిత ఆధ్వర్యంలో కంటి పరీక్ష లు చేయించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కాలగడ్డ గంగామణి, బీఆర్‌ఎస్ నాయకులు భో జన్న వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మాపూర్‌లో ముగిసిన శిబిరం

రుద్రూర్: మోస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని లక్ష్మాపూర్‌లో ఏర్పాటు చేసిన కంటి పరీక్ష శిబి రం శుక్రవారం ముగిసింది. వారం రోజుల్లో 879 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. చివరి రోజు వైద్యాధికారి రాజ్‌కుమార్ శిబిరాన్ని సందర్శించి వైద్య సిబ్బందిని అభినందించారు.

‘డబుల్’ సర్కార్‌తోనే బంగారు తెలంగాణ



మాట్లాడుతున్న బీజేపీ నేత స్వామి యాదవ్

పెర్కిట్(ఆర్మూర్): కేంద్రంతో పాటు రాష్ట్రంలో బీజేపీ సర్కారు ఏర్పడితేనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్ అన్నారు. ఆలూర్ మండలం కేంద్రంలో శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేం ద్ర ప్రభుత్వం నాలుగు సంవత్సరాలుగా ప్రజలకు ఉచితంగా ఐదు కేజీల బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు. కానీ సీఎం కేసీఆర్ ప్రభుత్వం మాత్రం తెలంగాణ ప్రజలకు మొండి చేయి చూపింద న్నారు. అల్జాపూర్ శ్రీనివాస్, నాయకులు విజయ భారతి, గంగాధర్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి



మాట్లాడుతున్న బీజేపీ నేత యెండల

రుద్రూర్: తెలంగాణలో కుటుంబ పాలనకు చరమ గీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు యెండల లక్ష్మీనారాయణ విమర్శించారు. రుద్రూర్ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన ప్రజా గోస.. బీజేపీ భరోసా కార్నర్ మీటిం గ్‌కు ఆయన హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్‌కు ప్రచార ఆర్భాటం ఎక్కువ.. చేసేది తక్కువని విమర్శించారు. రాష్ట్రంలో అమలవుతున్న పలు పథ కాలకు కేంద్రం నిధులు ఇస్తున్నదని పేర్కొన్నారు. కేంద్రం ద్వారా వస్తున్న నిధుల వివరాలు గణాం కాలతో వివరించారు.

అలరించిన చిన్నారుల నృత్యాలు



ఆర్మూర్ టౌన్: నృత్యాలు చేస్తున్న చిన్నారులు



సాలూరలోని వాగ్దేవి విద్యానికేతన్‌లో..

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని లోటస్ స్కూల్ వార్షికో త్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ ఎమ్మార్ గార్డెన్ ఫం క్షన్ హాల్‌లో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. వార్షికో త్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి పాఠశాల యాజమా న్యం బహుమతులను అందజేశారు. పాఠశాల కర స్పాండెంట్లు విద్య గోపి, పవార్ ప్రవీణ్, ప్రిన్సిపల్ అంబిక, పాల్గొన్నారు.

వాగ్దేవి విద్యానికేతన్‌లో..

బోధన్: ప్రాథమిక విద్య దశ నుంచి చదువు పట్ల ఆసక్తి కల్పించి విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని సాలూర తహసీల్దార్ మమత, ఎం ఈవో నాగ్‌నాథ్‌లు అన్నారు. శుక్రవారం సాలూర మండల కేంద్రంలోని వాగ్దేవీ విద్యానికేతన్ వార్షి కోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన అధికారులు వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. చిన్నారులు ఆటపాట లతో హంగామా చేశారు. సొసైటీ చైర్మన్ అల్లె జనా ర్దన్, మాజీ ఉప సర్పంచ్ సరిడే సాయిలు, శంకర్, పాఠశాల డైరెక్టర్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

శివపార్వతుల కల్యాణం



నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని కేదారీ శ్వర ఆశ్రమంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలలో భాగంగా ఆశ్రమ వ్యవస్థాపకులు మంగిరాములు మహారాజ్ ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణం కన్నుల పం డువలా సాగింది.

నవనాథ సిద్ధుల గుట్టపై..

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపైన శివపార్వతుల కల్యాణం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆశన్నగారి రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కౌన్సిలర్లు బారడ్ రమేష్, గంగామోహన్‌చక్రు, బీఆర్‌ఎస్ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు



సాక్షి నెట్‌వర్క్ : జిల్లా వ్యాప్తంగా బీఆర్‌ఎస్ ఆధ్వ ర్యంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు శుక్ర వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు కేక్ కట్ చేసి శుభాకాం క్షలు తెలుపుకున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో రోగు లకు పండ్లు పంపిణీ చేశారు. పలు చోట్ల కార్యక ర్తలు రక్తదానం చేశారు. మొక్కలు నాటారు. కేసీఆర్ ఆయురారోగ్యాలతో చల్లంగా ఉండాలని కోరుతూ పలు ఆలయాల్లో పూజలు చేశారు.

